# సంపూర్ణ చదరంగం

రచయిత :

**ఎర్రమిల్లి సత్యేంద్రనాథ్**



పుస్తకం :

**సంపూర్ణ చదరంగం**

రచయిత :

**ఎర్రమిల్లి సత్యేంద్రనాథ్**

*First Edition :*
1000 copies

వెల :

**రూ. 345/-**

*ప్రతులకు :*
**8143278580**
**8919911887**

*Publications :*
**SAIRAM GRAPHICS**
Adikmet Road, Vidya Nagar,
Hyderabad - 500 044

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | ఉపోద్ఘాతం | 5 |
| | ముందుమాట | 7 |
| | వాడుకలో ఉన్న ఆంగ్ల పదాలకు ఈ పుస్తకంలో వాడిన తెలుగు పదాలు | 9 |
| 1. | సంపూర్ణ చదరంగం | 11 |
| 2. | పుట్టుక పూర్వాపరాలు | 13 |
| 3. | మార్పులూ చేర్పులు | 25 |
| 4. | రచనా విధానం | 30 |
| 5. | కాలపరిమితి ఫిడే కొలమానాలు | 50 |
| 6. | అష్టావధానం, శతావధానం, అతీంద్రియం | 64 |
| 7. | తెలుగు రాష్ట్రాలలో చదరంగం | 80 |
| 8. | చదరంగంలో స్త్రీలు | 100 |
| 9. | వివిధ దశలూ వాటి పోకడలు | 106 |
| 10. | ప్రారంభ దశ | 130 |
| 11. | మధ్య దశ | 169 |
| 12. | అంత్య దశ | 191 |
| 13. | అంత్యదశ సమస్యలు | 200 |
| 14. | సమస్యలు – పూరణలు | 209 |
| 15. | చదరంగంలో మానసిక స్థితి | 236 |
| 16. | ప్రపంచం గుర్తించిన విజేతలు | 243 |
| 17. | తుది పలుకు | 291 |

# 2. పుట్టుక పూర్వపరాలు



నేను ఎప్పుడో చదివాను చదరంగం భారతదేశంలోనే పుట్టి పర్షియాకు పయనించి అక్కడినుండి వేర్వేరు దేశాలకేగి నెమ్మది నెమ్మదిగా ప్రాచుర్యం పొందటం మొదలయ్యింది అని ఈ సుదీర్ఘ ప్రయాణం లో రూపాంతరాలు చెందుతూ ప్రస్తుత స్థితికి చేరి రష్యా దేశ ప్రజల ఉత్సాహము, ఆదరణలతో విపరీతంగా పెరిగి, ప్రజాదరణ పెరిగి ఎదురులేని ఆసక్తి కరమైన ఆటగా రూపొందింది. మా అమ్మగారు నా చిన్నతనంలో కథలు చెపుతూ ఈ చదరంగాన్ని రావణాసురుడు సృష్టించాడు అని చెప్పారు. ఈ విషయం నేను మీ పాఠ్యాంశాలలో చదివి నిర్ధారణ చేసుకున్నాకే ధైర్యంగా పుస్తకంలో వ్రాసాను.

కృతయుగంలో యుద్ధాలు లేవు కారణం ప్రజలందరూ దైవచింతనలో గడిపారు. ధర్మం నాలుగు పాదాల నడిచింది. ఆ తరువాత వచ్చిన యుగం త్రేతాయుగం. ఇందులో రామ రావణ యుద్ధం జరిగింది. ఈ కాలం లో స్త్రీలకి యుద్ధ భూమి ప్రవేశం నిషిద్ధం. ఒకసారి మండోదరీ తన భర్తని అడిగిందట నాకు యుద్ధ భూమిలో ఉండే అనుభూతి కావాలి అని. ఆమె కోరిక తీర్చటం కోసం ఈ ఆటని రూపొందించాడు అని కథ. దీనిని వ్యతిరేకిస్తూ ఒక స్నేహితుడు మాత్రం చెప్పాడు (స్నేహితుని పేరు మూర్తి). ఇది మండోదరీ దేవి రూపకల్పన అని. కారణం రావణాసురుడు యుద్ధ పిపాసి. అతని యుద్ధోన్మాదాన్ని తగ్గించటం కోసం, అదుపులో ఉంచడం కోసం మండోదరీ దేవి ఈ చదరంగాన్ని రూపకల్పన చేసి అతని మనస్సుని మళ్లించగలిగింది అని. కారణం ఏదైనా ఎవ్వరైనా ఉద్దేశ్యం మాత్రం ఒక్కటే. యుద్ధ వాతావరణాన్ని' నిజ జీవితం'లో కన్నా మనస్సులో కల్పించి, ఆ తృష్ణని ఆట రూపేణా సృష్టించి ఆ అనుభూతిని పొందేటట్లుగా చేయటమే ఈ ఆట ఉద్దేశ్యం.



**చదరంగపు బల్ల స్వరూపం**

ముందుగా మన భారత దేశ చదరంగపు నిబంధనల్ని తెలుసుకుందాం. ప్రస్తుతం వాడుకలో లేదు అనుకోకండి. మన ప్రయత్నం అన్నీ తెలుసుకోవడం. దీనికి తోడు మీ అందరికీ ఒక్క విషయం చెప్పాలి. దాదాపు 20 సంవత్సరాల పూర్వం ఒక రష్యా దంపతులు ఈ ఆట గురించిన వివరాలు అందులోని వివిధ అంశాలనూ తెలుసుకొని ఆ ఆటలో అనుభవం చాలా గొప్పగా ఉంది అని నన్ను ప్రశంసించారు. రష్యాలో ఎంతో పరిణతి చెందిన ఆట ఇది. అయినా మూలాల్ని కనుక్కుందామని ఇంకా జనాలు ప్రయత్నిస్తున్నారు అంటే గొప్ప విషయం కదా. మన దేశంలో కూడా మూలాల్ని తెలుసుకోవాలి. అందలోనూ మన భారతదేశంలో దేశీయ చదరంగం రూపు పోయి అంతర్జాతీయ చదరంగం ఆవిర్భవించి దాదాపు డెబ్బై సంవత్సరాలు అవుతున్నా మన ప్రాచీన సంప్రదాయమైన ఆటపై మనకు అవగాహన ఉండాలి కదా. అందులోని నిబంధనలు తెలుసుకుంటే బాగుంటుంది.

మనదేశంలో చదరంగపు బల్లని ఎలా ఐనా పేర్చుకోవచ్చు. (అంతర్జాతీయంలో తెల్ల గడి కుడిచేతి చివరన ఉండాలి అనే నియమం ఉంది.) కానీ రాజుకి ఎడమవైపున మాత్రమే మంత్రి ఉండాలి. అంటే రాజులిద్దరూ ఎదురెదురుగా ఉండరు. ఇంక ఆట నిబంధనలకు వస్తే ముందుగా బంటు కదలికని చూద్దాం. బంటు తాను ఉన్న గడినించి ఒక్కొ గడే కదలగలడు. ఒక్క సారి కదిలిన తరువాత వెనుకకి రాలేడు. అలాగే ఎవ్వరి నైనా చంపాలి అంటే తిన్నగా చంపలేడు. ప్రత్యర్థులు ఇరువురూ సమవుజ్జీలైతే తిన్నగా చంపలేరు కదా అందుకని పక్కనించి అంటే కర్ణంలోంచి మాత్రమే చంపగలడు. కర్ణం లోంచి చంపుతాడు గనక ఎంతటి బాలాన్నైనా చంపగలడు ఉదాహరణ చూద్దాం.

# 3. మార్పులూ చేర్పులు

ఇంతవరకూ చదరంగం యొక్క ఆవిర్భావం మనభారతదేశ నిబంధనలనూ తెలుసుకున్నాము. మన చదరంగం భారత దేశం నుంచి పర్షియా మీదుగా అరబ్ దేశాలకూ, చైనా రష్యా ఆపైన యూరోప్ దేశాలకూ క్రమేపీ పయనించింది. ఒక్క మనదేశం లోనే ఎన్నో మార్పులు చూసాం. ఈ ఆట తన ప్రయాణంలో ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క రీతిన మారుతూ నెమ్మది నెమ్మదిగా మారిన మార్పులు కూడా తెలియజేస్తూ, ఆట నిబంధనలలోనూ, కదలికలలోనూ మార్పులు తెలుసుకుంటూ అవి ఆట యొక్క గతిని స్థితులను ఎలా మార్చాయి తెలుసుకుంటూ పోతే నెమ్మదిగా మన ప్రస్తుత అంతర్జాతీయ చదరంగం తయారయ్యింది.

14వ శతాబ్దము వరకూ చదరంగంలోని మార్పులు అప్పుడప్పుడు వార్తా పత్రికల ద్వారా గాని ప్రయాణీకుల ద్వారా గాని అన్యులకు కూడా తెలియటం మొదలయ్యింది. ఈ ఆటలో ఉత్సాహాన్ని పెంచుతూ ఖండ ఖండాలుగా తెలియచెప్పవచ్చు అని కొందరి స్ఫురణకు వచ్చింది. కానీ అప్పటికీ రాజుకి ఎడమ వైపుననే మంత్రిని ఉంచేవారు. అందుకని రాయటం కొంచెం గందరగోళం గా ఉందని రాజునీ రాజునీ ఎదురెదురుగా ఉంచారు. దాంతో చదరంగపు బల్లని, 'మన యుద్ధభూమిని' శ్రేణులు గానూ, పంక్తులు గానూ విభజించి తెల్ల బలాల రాజు కుడివైపున ఉండేటట్లుగా నిబంధనని మార్చారు. ఆటగాని కుడి మూల తెల్లగడి ఉండాలని నిర్ణయించటం జరిగింది. దాంతో వచ్చిన చదరంగపు బల్ల కూర్పుని ఒకసారి చూడండి.



మంత్రి వైపు రాజు వైపు



మంత్రి వైపు రాజు వైపు

కొన్ని ఎత్తులని ఈ విధంగా వేసామనుకోండి

1 . P $K_4$ — P $K_4$ , 2 . N KB 3 లేదా KN $B_3$. (Kt$KB_3$)—N $QB_3$ లేదా QKt $B_3$,

3 . P $Q_3$ — P $Q_3$, 4. N$Q_2$ లేదా Kt $Q_2$ – N $K_2$ లేదా Kt $K_2$

అని వ్రాశామనుకొండి యిద్దరు పొరపాటు చేసినట్లే . కారణం ఏ గుర్రాన్ని ఈ గదిలో పెట్టారనే విషయమై మీమాంస వచ్చే అవకాశం వుంది. అందుకనీ 4.N(3) లేదా Kt(3) $Q_2$ అని అలాగే N(1) $K_2$ లేదా Kt (1) $K_2$ , అని ప్రత్యర్థి రాయాలి. ఈ రచనా విధానంలో గమనించ వలసిన విషయం ఏమిటంటే అనవసర అనుమానాలకు తావు ఇవ్వ కూడదు. ఈ విధంగా పొందుపరిచే విధానాన్ని శాస్త్రీయ విధానం అంటారు. (conventional system) ఈ విధానం దాదాపు 1965 వరకు వాడుకలోవుండేది అంతకు పూర్వమే బీజాక్షర సంజ్ఞామానం పద్ధతిని (alzebraicnotation) ప్రవేశ పెట్టినా గాని అలవాటు ప్రకారం చాలా మంది ఆటగాళ్లు, విశ్లేషకులు కూడా ఈ పద్దతిలోనే వ్రాసేవారు అని పాఠకులు గమనించ గలరు. ఈ పద్దతి మీద ఎక్కువ వివరణివ్వటం లేదు కారణం ఇది కూడా ఇప్పుడు చరిత్ర స్థితికి చేరిపోయింది .

**బీజాక్షర విధానం (alzebraic notation)** :

ఇది యిప్పుడు బహుళ ప్రాచుర్యంలో వున్న విధానము. ఇందులో కూడా కొన్నికొన్ని విధానాలు వున్నాయి. అన్ని విధానాలు ఇంకా వాడుకలో వున్నాయి. ఈ బీజాక్షర విధానం ఏమిటో చూద్దాం. మన మంత్రాలలో ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క దేవతనో దేమునినో సూచిస్తుందని చెప్పుకుంటాం కదా అలాగే చదరంగంలో కూడా ప్రతి గడిని ఒక్కొక్క బీజాక్షరంతో నిర్దేశించటమన్న మాట. ఇది వీలు చేయటం కోసం ప్రతి శ్రేణిని ఒక్కొక్క అక్షరం తో వ్రాయటం జరిగింది. మంత్రి యొక్క రూక్ శ్రేణిని ఏ (a) అక్షరంతో, మంత్రి యొక్క నైట్ శ్రేణిని బీ (b) అనే అక్షరంతో, మంత్రి యొక్క శకటు శ్రేణిని సి(c) అనే అక్షరంతో మంత్రి శ్రేణిని డీ (d) అనే అక్షరంతోనూ రాజు శ్రేణినిని ఈ (e) అనే అక్షరంతోనూ రాజు యొక్క శకటు శ్రేణిని ఎఫ్ (f) అనే అక్షరంతోనూ రాజు యొక్క నైట్ శ్రేణినిని జీ (g) అనే అక్షరంతోనూ రాజు యొక్క రూక్ శ్రేణిని హెచ్ (h) అనే అక్షరంతోనూ సంబోధించారు పంక్తులని తెల్ల బలాల వైపు నుంచి మొదటి పంక్తిగా, పాన్ లు ఉంచిన పంక్తి 2వ పంక్తిగా, ఆ పై న 3వ పంక్తిగా, ఆ పైన 4వ పంక్తిగా

## 5. వెనుక పంక్తుల ఆటకట్టు (Backrank mate)



1575 వ సంవత్సరం తరువాత వీరి పేర్లను గోయోవాని లియోనార్డో , పావోలె బోయ్ రైలోపేజ్ అల్ఫోన్సో సెరినో అనే ఆటగాళ్ళు అదేక్రమంలో నిలిచారని చెడప్పుకున్నాం కదా. ప్రపంచంలోకి మేటి ఆట గాళ్ళ కోసం అన్వేషణ మొదలయ్యింది. ఆ తరువాత లేగాళ్ డీ కెరేమియర్ ఫిలోడర్, అలెగ్జాండర్ డే శాపేలెస్, లూయిస్ బెర్లిన్, మహేలడే బౌర్డినోయిస్ అప్పట్లో చాలా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. బౌర్దేనోయిస్‌కి, అలెగ్జాండర్ మాక్డొనెల్ అనే యిద్దరి మధ్య 6సార్లు. వివిధ సమయాల్లో 85 ఆటలు ఆడారు. ఆ తరువాత అందరూ అంగీకరించిన విషయం బౌర్దేనోయిస్ విజేత అని. 1740లో ఈయన మరణానంతరం స్టాన్టన్ అనే ఆంగ్ల దేశస్తుడు పిఓత్రేభర్నే అనే ఫ్రెంచ్ దేశస్తుడికన్నా మిన్నగా ఆడాడని ఆయనే గొప్ప ఆటగాడని ముద్ర వేసాడు దీనిని 1846 లో బుద్సిగ్ బిల్డప్ అనే అతను ఒక జర్మనీ పత్రికలో రాయటం అతనే విశ్వవిజేత అని ముద్ర వేయక పోవటానికి కారణం ఆయన హఠాత్ మరణమే. దాంతో విశ్వ విజేత అనే పోటీ 1850 లో లండన్ లో జరిగిన అంతర్జాతీయ పోటీలలో అలెగ్జాండర్ కెన్నెడీ అనే ఆయన గెలిచినట్లుగా ఉంది కానీ ఆయనని కూడా. అధికారికంగా విశ్వ విజేత గా అంగీకరించిన దాఖలాలు లేవు. 1851 లో అడాల్ఫ్ అండెర్సన్ అనే జర్మనీ ఆటగాడు గెలిచి నూతన చదరంగపు మొదటి విజేత గా అభివర్ణించారు. కానీ 1858 వ సంవత్సరం లో అమెరికా నించి వచ్చిన పాల్ మోర్ఫీ అనే ఆటగాడు ఈ ఆండర్సన్ ని తుక్కు తుక్కు గా ఓడించటంతో అతనే గొప్ప ఆటగాడని అంత గొప్ప ఆట గాడు మళ్ళీ పుట్టడు అని బహుళ ప్రాచుర్యం పొందిన మొదటి వ్యక్తి. ఈయన గురించి యెంత చెప్పిన తక్కువే అవుతుంది అంటారు అమెరికా దేశస్తులు. ప్రపంచ యుద్ధాలకు పూర్వం ఈయన ఆటలు చాల విరివిగా ప్రాచుర్యం పొందాయనటంలో సందేహం లేదు.

# 5.కాలపరిమితి - ఫిడే : కొలమానాలు

19 వ శతాబ్దపు మొదలు వరకూ జరిగిన ఏ చదరంగపు పోటీలలో కూడా కాల నిబంధనలు లేవు.

1834 వ సంవత్సరంలో జరిగిన అనధికారిక ప్రపంచ విజేతల పోటీలో కాల పరిమితి లేక పోవటంతో ఆటగాళ్లు. అనవసరంగ కాలాన్ని దుర్వినియోగం చేసారు అనే అభాండం వచ్చింది తరువాతి దినాలలో స్టాంటిన్ సెయింట్‌ల మధ్య 1843 వ సంవత్సరంలో జరిగిన పోటీలు దగ్గర దగ్గర 9 గంటలయ్యింది. ఒక్కొక్క ఆట అవ్వటానికి పట్టిన సమయం అనేసరికి ఆశ్చర్యపోవటం మొదలు అయ్యింది. ఇంకా చెప్పాలంటే ఒక ఆటగాడు 2 గంటల 20 నిముషాలు ఒక ఎత్తు వేయటానికి తీసుకున్నాడని గమనించే సరికి చదరంగంలో గూడ కాలపరిమితి నిబంధనలను పరిచయం చేయవలసిన అగత్యం ఉందన్న సంగతిని అందరు గమనించారు. నిముషాలు తీసుకోవలసిన ఎత్తుకి కూడా గంటల తరబడి ఆలోచిస్తున్నారు అని స్టాంటిన్ చెప్పాక ఒక జర్మన్ చెస్ ఆటగాడు, ప్రతి ఆట గాడికి నిర్ధిష్టమైన సమయం ఇవ్వాలి అని 30 ఎత్తులు 2 గంటలలో పూర్తి అవ్వాలనే నిబంధనను పరిచయం చేసాడు. అంటే రెండు గంటలలో ఒక ఆటగాడికి 30 ఎత్తులు ప్రత్యర్థికి అన్నే ఎత్తులకి 2 గంటలు అని ప్రతిపాదించాడు. అంటే 4 గంటలలో 30 ఎత్తులు ఇద్దరూ వేయాలన్న మాట. ఈ సమయాన్ని ఎలా నిర్ధారించటం అనే మీమాంస వచ్చినప్పుడు యిసుక గడియారాలను వాడుదాం అని ఆలోచించారు కానీ అది నిశ్చయం అని చెప్పలేక ఒక గడియారాన్ని తయారు చేశారు. అందులో ఆటగాడు ఒక ఎత్తు వేసాక అతని గడియారం ఆగి ప్రత్యర్థి గడియారం తిరగటం మొదలవుతుంది. ఈ విధంగా చదరంగంలో గడియారాల పరిచయం మొదలయ్యింది. కాలక్రమేణా వీటి రూపు రేఖలు కూడా మార్పులు చెందుతూ జెండాలనే వాటిని గడియారాలలో ఉండేటట్లుగా గడియారాలని తయారు చేయటం మొదలు పెట్టారు. యాంత్రిక గడియారాలు, ఆ తరువాత బ్యాటరీలతో నడిచే గడియారాలు ఆ తరువాత ఎలక్ట్రానిక్ గడియారాలు ఆటలో వాడటం ఒక భాగమయ్యింది. ఈ మధ్య అమెరికాలో జరిగిన కొన్ని పోటీలలో పాల్గొన్నప్పుడు చూసాను ఈ అన్ని రకాల గడియారాలు ఇంకా వాడుకలో వున్నాయి అని. 1883 వ సంవత్సరం నుంచీ చదరంగంలో గడియారాల వాడకం మొదలయ్యింది.

# 7. తెలుగు రాష్ట్రాలలో చదరంగం

మా నాన్న గారి ఉద్యోగరీత్యా గానీ, నా చదువురీత్యా గానీ, నా ఉద్యోగరీత్యా గానీ విజయనగరం జిల్లా బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా సోంపేట, కృష్ణ జిల్లా నూజివీడు తాలూకా ఆగిరిపల్లిలోనూ, విజయవాడలోనూ, గుంటూరులోనూ, కాకినాడ, రాజమండ్రీ, హైదరాబాద్, మరియూ చెన్నై (అప్పట్లో మద్రాస్ ) లోనూ కొంత కొంత కాలం ఉండటం తటస్థించింది. అందువల్ల ఆ ఆ ప్రదేశాలలో చదరంగపు (అప్పటి) ఆటగాళ్ళతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. స్వాభావికంగానే చదరంగపు ఔత్సాహితుడిని కనక నాకు స్వతంత్రం వచినప్పటినుండీ కాస్తో కూస్తో చదరంగపు ఆటగాళ్ల కొరకు అన్వేషించటం వల్ల నేను పైన చెప్పిన ప్రదేశాలలో నాకు లభ్యమైన వివిధ చదరంగపు ఆటగాళ్ల వల్ల నాకు తెలిసిన కొన్ని సంగతులు మన చదరంగపు స్థితిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, హైదరాబాద్ లోనూ మీ ముందుంచుతున్నాను. ఈ ఈ ప్రదేశాలలో నాకు పరిచయమైనా వ్యక్తుల గురించి చెపుతున్నాను గనుక కొంచెం ఇది నా స్వీయ చరిత్రలా చదువరులకు అనిపించ వచ్చు. కానీ ఇది నా స్వీయ అనుబంధం చదరంగంతో అని పాఠకులు గమనించి నన్ను మన్నించి ఈ అధ్యాయాన్ని పూర్తిగా చదవాలని అభ్యర్థిస్తున్నాను.

మా నాన్నగారు శ్రీ.ఎర్రమిల్లి రామచంద్రరావు గారు ఇందుకూరుపేట అని నెల్లూరు దాపులలో ఉన్న చిన్న చిరు గ్రామం నుంచి ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్‌గ రాజోలుకి బదిలీ అయినప్పుడు మేము నెల్లూరు నుంచి రాజోలు వెళ్ళటానికి రైలు ప్రయాణం చేసి విజయవాడవచ్చి అక్కడ నుంచి బస్సులో తణుకు వచ్చి అక్కడి నుంచి బోటులో గోదావరి దాటి రాజోలు రావలసి వచ్చింది. విజయవాడలో బంధువుల ఇంట్లో కొందరు పిల్లలు (నా కన్నా పెద్దవారే కారణం అప్పటికి నా వయస్సు ఏడు సంవత్సరాలు మాత్రమే) చదరంగం ఆడుతూ ఉంటే చూడటం తటస్థించింది. రాజు, మంత్రి, ఏనుగు శకట్లు బంట్లు పేర్లు విన్నాక ఇది రెండు రాజ్యాల మధ్య పోరు అని అర్థం అయ్యింది. వారు ఆడుతున్న ఎత్తులతో బలాల కదలికపై కొంచెం అవగాహన వచ్చింది. ఆ బలాలు కూడా నేటి బలాల రూపు కాదు. నేను ముందరి అధ్యాయంలో చూపిన దేశీయ పావులు. అంటే. మారు మూల పల్లె నించి రాజోలు వచ్చాక స్నేహితులు, ఆటలకి, కొదవ లేక నా చదరంగ ఉత్సాహం అంతర్లీనంగానే ఉంది. మళ్ళీ రాజోలు నించి బొబ్బిలి కి మా నాన్నగారు ఉద్యోగ రీత్యా బదిలీ అవ్వటం అక్కడ మా ఇల్లు ఊరికి మూడు మైళ్ళ

# 8. చదరంగంలో స్త్రీలు

ఒక స్త్రీ రూపొందించిన చదరంగం స్త్రీలు కూడా ఆడినా (రామాయణంలో మండోదరి, మహాభారతంలో భానుమతీల పేర్లు ముందరే చదువుకున్నాం కదా.) వీరినుంచి మనకి అర్ధమయ్యే విషయం ఏమిటంటే పురాణకాలంలో స్త్రీలు కూడా చదరంగంపై మక్కువ చూపారని, మగవారితో సమంగా ఆడేవారనీ. కానీ కలియుగంలో స్త్రీలు పాల్గొనటం మనకు తెలిసిన దాఖలాలు చాలా తక్కువనే చెప్పాలి. కారణం మనకి దేశీయ చదరంగంలో తెలిసిన కొన్ని కథలలో తప్ప. ఆ కథలు కల్పితాలో నిజమో మనకు తెలియదు కనుక. లిఖిత పూర్వకమైన చదరంగం మనకు అందుబాటులోకి వచ్చిందే పదునాల్గవ పదిహేనవ శతాబ్దాలలో. కానీ పదమూడవ శతాబ్దం నుంచీ విదేశాలలో స్త్రీలు చదరంగం ఆడినట్లు దాఖలాలు ఉన్నాయి. సిసిలియా రాణీ మాకాల్డా డి స్కేలెట్టా, స్కాట్ దేశ రాణీ మేరీ, అలాగే మొదటి ఎలిజబెత్ రాణీ కూడా చదరంగం ఆడారని. బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనే రచయిత, చదరంగపు ఆటగాడు కూడా చాలామంది సమకాలీన సాంఘిక ప్రముఖత ఉన్నత స్త్రీలతో చదరంగం ఆడేవాడని థామస్ జెఫెర్సన్ తన ప్రచురణాలలో చాలాసార్లే పేర్కొన్నాడు. అందులో కొందరి పేర్లు బార్బోన్ రాణీ బథిల్డ్ డి ఆర్లియాన్స్. పురుషులూ స్త్రీల మధ్య చదరంగం ఆడటం సాధారణం అని పదునాల్గవ శతాబ్దం నుంచీ పద్దెనిమిదవ శతాబ్దపు యూరోప్ లోని రచనల ద్వారా మనం అర్ధం చేసుకోవచ్చు.

పందొమ్మిదవ శతాబ్దానికల్లా చదరంగంలో పురుషుల ఆధిక్యం బాగా పెరగటంతో స్త్రీల చదరంగం గురించి మనకు అంతగా తెలియదు కానీ ఇరవయ్యో శతాబ్దంలో మాత్రం స్త్రీలు పాల్గొనటం తిరిగి మొదలయ్యింది. ఫిడే యొక్క ఆవిర్భావంతో స్త్రీలకి కూడా ఈ ఆటలో ప్రవేశం కల్పించటంతో 1927లో వేరా మెంచిక్ అనే ఆవిడ ప్రథమ ప్రపంచ స్త్రీల విజేత అయ్యారు. అంతకు పూర్వం 1922 లో మరియా తెరెసా మోర అనే ఆవిడ క్యూబా చదరంగ పోటీ గెలిచి స్త్రీలు కూడా చదరంగం ఆడుతారని చాటి చెప్పాక ఫిడే నిర్వహించిన ప్రపంచ స్త్రీల పోటీలలో వేరా గెలవటం తటస్థించింది. 1950లో ల్యూడ్మిలా రుదెంకో మోట్క్ ఆమె మొదటి స్త్రీల ఇంటర్నేషనల్ మాస్టర్ అయ్యారు. 1957లో మొట్టమొదటి స్త్రీల చదరంగపు ఒలింపియాడ్ సెప్టెంబర్ 2 నించి 21 మధ్య

# 10. ప్రారంభ దశ

చదరంగంలో ప్రారంభ దశ అంటే ముందరి కొన్ని ఎత్తులు వాటిని బట్టి పేర్లని ఆపాదించారు, ముఖ్యంగా రాజు ముందర బంటుని జరిపితే కింగ్ పాన్ ఓపెనింగ్ అని, మంత్రి ముందర బంటుని కదిపితే క్వీన్ పాన్ ఓపెనింగ్ అని రెండు ముఖ్య విధాలుగా వ్యవహరిస్తారు. 1996–97లలో వార్తా దినపత్రిక వారు నన్ను ప్రతి ఆదివారం ఒక శీర్షిక వ్రాయమని అడిగారు. మీ మొదటి ఎత్తు బై ఈ. సత్యేంద్రనాథ్ పేరుతో దగ్గర దగ్గర సంవత్సర కాలం ప్రతి ఆదివారం వ్యాసాలు రాస్తూ ఉండే వాడిని. అప్పుడు కూడా వ్యాసాలతో బాటు కొన్ని సమస్యలు సరదా ఛలోక్తులు రాసేవాడిని .

ఈ ప్రారంభ దశలు ప్రాచుర్యం పొందిన తరువాత బహుళ ప్రాచుర్యం చెందిన తరువాత విపరీతంగా అందులోని అంతర్దశలు విదశలు కూడా రాసిన తరువాత ప్రత్యర్థులకు ఆశ్చర్య జనకంగా ఉండాలని వేరే ప్రారంభాలు ఆడుతూ ఉండటం అవి ప్రాచుర్యం పొందటం ముందరవి క్రమేపీ మరుగున పడటం కద్దు. ఈ ప్రారంభదశ లో 1.b4 e4, 2 Bb2 Bxb4 3 Bxe4 ఆడి ఆశ్చర్యానికిగురి చేసి ఆడేవాళ్లు. రష్యాలో 'ఉరాన్ ఉతాంగ్' అనేది చిన్న కోతి పేరు. ఈ ఎత్తు అటువంటి చేష్టని తలపిస్తుంది అని ఈ ప్రారంభ దశకి ఆ పేరు పెట్టారు. చాలా కాలం మరుగున పడిపోయి నెమ్మదిగా ఆదరణ కోల్పోయిన స్థితిలో, ప్రపంచ పోటీలలో ఒకసారి టోనీ మైల్స్ (Tony Miles) అనే ఆట గాడు కార్పొవ్ పై ఈ ప్రారంభ దశని ఆడి మంచి ఫలితాన్నే రాబట్టాడు అప్పటి నుంచీ దీన్ని టోనీ మైల్స్ ప్రారంభదశ (opening) అని వ్యవహరిస్తున్నారు. దాదాపు అన్ని ప్రారంభ దశల పేర్లూ యిలా ప్రాముఖ్యత తెచ్చిన వారి పేరున స్థిరపడ్డాయి. ఇలాంటివన్నీ చూడాలంటె ఈ పుస్తకం పరిధి కాదు కనక ప్రారంభదశలలో ఒకటో రెండో దశలని వివరిస్తూ ఈ అధ్యాయాన్ని సాగిద్దాం.

ప్రతి ప్రారంభ దశలోనూ అంతర్లీనమైన ఉద్దేశాలు ముందర చెప్పుకోవాలి చదరంగం అంటే యుద్ధ రచన అని చెప్పుకున్నాం కదా అంత్య శ్రేణులలో బలాల యొక్క ప్రాబల్యం తక్కువగా ఉంటుంది. ఉదాహరణకి h3లో ఉన్న (నైట్) గుర్రంని చూడండి ఇదికేంద్రంలో ఉంటె 8 గడులపై దాడి చేయగలదు అని బలాల వివరణలో చూసాం ఇప్పుడు h3లో

## 3 పోలిష్ రక్షణ (Polish Defence ) :

1.d4 b5, 2.e4 Bb7, 3.f3 a6, 4.Be3 e6, 5.Nd2 d5, 6.Bd3 Nf6, 7.e5 Nfd7, 8.f4 c5, 9.c3 Nc6, 10.Ndf3 Be7, 11.Ne2 Qc7,12.0-0 c4! =



## 4 డచ్ రక్షణ (Dutch Defence) :

దీనిని మొదట ఎలియాస్ స్టీన్ అనే డచ్ దేశస్తుడు 1789 లో విశ్లేషించి ఒక పుస్తకం లో పొందు పరిచాడు. దీనిని పాల్ మార్ఫీ వాడేవాడు. తరువాత చిగురిన్ మొదటి ప్రపంచ యుద్ధానికి ముందర వాడాడు కానీ నిజంగ ప్రాచుర్యం మాత్రం అలేఖీన్, బోట్వినిక్‌లు వాడటం మొదలయ్యాక అని చెప్పవచ్చు. కానీ చాలా దశాబ్దాలుగా ఈ దశని ఎక్కువగా వాడలేదు. కనక దీనిని ఒక ఆశ్చర్యకరమైన ఆయుధంగ ఉపయోగించ వచ్చు. ఇందులో చాలా విధానాలు, ఉన్నాయి. సందర్భానుసారంగా, ప్రత్యర్థిని సందిగ్ధంలో ఉంచటానికి దీనిని వాడే ఆటగాడు తన అమ్ములపొదిలో ఉంచుకోవచ్చు. అన్నీ యిక్కడ ప్రస్తుతించటం ల్లేదు కానీ ఇలాంటిది కూడా చాలా ఉపయోగయుక్తమైనది అని చెప్పటం కోసం రెండు విధానాలని పొందు పరుస్తున్నాను.

1.d4 f5, 2.c4 Nf6, 3.g3 g6, 4.Bg2 Bg7, 5.Nf3 0-0, 6.0-0 d6, 7.Nc3 Nc6, 8.d5 Ne5, 9.Nxe5 dxe5, 10.Qb3 h6, 11.Be3 Kh8, 12.Rad1 g5=





# 11.మధ్య దశ

ప్రారంభ దశ ముఖ్యోద్దేశం స్థితిని స్థిరపరుచుకోవటం రాజుని కోటలో పదిల పరుచుకోవటం బలాల సమీకరణ  కేంద్రం పై పట్టు. ఆ తరువాత ఏం చెయ్యాలి. యుద్ధభూమిలో యుద్దానికి వెళ్లే ముందు బల సమీకరణ అయ్యాక ప్రత్యర్థి బలహీనతలు, మన మిళతమైన దాడులు ఇత్యాదుల గురించిన వ్యూహ రచన దానిని ఆచరణలో పెట్టటం ఇది మన మధ్య దశ గమనం. దీనికి చదరంగంలో కొన్ని అవకాశాలు ఇచ్చారు. 1.తెరవ, 2 ఇబ్బడి దాడి, 3 తెరచి దాడి 4 మిళితం  ఐతే బలహీనతలు బలాలు వేర్వేరు గ వర్ణించటం జరిగింది. ఈ దశ లో ఆటగాళ్లు చాలా జాగురూకతో మెలగాలి, కారణం ఒక్క తప్పు ఎత్తు తో ఆటని కోల్పోయే స్థితి రావచ్చు. గెలవాలంటే, ఎన్నో ఎత్తుల ఆలోచన శ్రమ ఓపిక పట్టుదల కావలి కానీ ఒక్క తప్పు ఎత్తు వేసినా లేదా ఒక్క అవకాశం ప్రత్యర్థికి ఇచ్చినా మనం ఆటని కోల్పోవలసి రావచ్చు. మనం అనుకున్న ఎత్తు వేసే అవకాశమే రాక పోవచ్చు. అప్పుడు మన అనుకునేది, ఒక్క ఎత్తు ఉంటె గెలిచే వాడిని. ఆ అవకాశం ఇవ్వకుండా ఆడటమే ఆటగాడి గొప్ప దనం అని గ్రహించండి. మనకే ఆ స్థితిలో ఉండి ప్రత్యర్థి పై ఆధిపత్యం చివరికంటా ఉండాలని ఆశిద్దాం.

పైన చెప్పినట్లుగా ఒక్క ఎత్తు వాళ్ళ ఆట గమనం ఎలా మార్చిందో  చూపించే తార్కాణం ఒకటి నేను తెనిగించిన 'చదరంగం లో సుళువులు' అన్నపుస్తకం లో చెప్పాను. అది ఇంకా ప్రచురణ స్థితికి రాలేదు. మీ అందరికోసం ఒక్కసారి చూపెడతాను.

క్రింద స్థితిలో తెల్ల బలాలు ఆడాలి.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sampurna+Chadarangam**

* * *